# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

కడప శుక్రవారం 1 డిసెంబరు 2023


## సాయిబాబా మందిరంలో అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



### అమీన్‌పీర్ దర్గా సందర్శన

# అదృష్టంగా భావిస్తున్నా

## - ప్రభుత్వ లాంఛనాలతో పూలచాదర్ సమర్పించిన సీఎం జగన్



కడప, నవంబర్ 30, ప్రభాతవార్త ః మతసామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డుమార్గాన అమీన్‌పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు దర్గా ప్రతినిధులు దర్గా సాంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలచాదర్ సమర్పించారు. ముందుగా పెద్దదర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హారిఫుల్లా హుస్సేని, దర్గా కమిటి సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గాసేవలో నిరంతరం పునీతులవుతున్న దర్గా ముజావర్లు, దర్గా కమిటి సభ్యులను చౌదరి కలీఫాలను దర్గా పీఠాధిపతులు హజరత్ ఖ్వాజా సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. అనంతరం దర్గా పీఠాధిపతులచే సూఫీ సర్మాస్తె సానీ షిలాక్ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా అలంకరణ చేసి మెడలో షేలా, ఇలాచి ధరింపచేశారు. పీఠాధిపతులతో కలిసి ముఖ్యమంత్రి అమీన్‌పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరుకుని అక్కడి నారికేళా రాతిపై కొబ్బరికాయ కొట్టి స్వామివారిని సమర్పించుకున్నారు. అనంతరం ముజావర్లు పూలు, వస్త్రచాదర్, సుగంధ పరిమలాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా ఆయన తలపై పెట్టుకుని భక్తి పారవశ్యమైన మనసుతో ప్రధాన దర్గాలోపలికి ప్రవేశించారు. అక్కడ పీరుల్లా మాలిక్ జీవసమాధి వద్ద గుడ్డచాదర్, పూలమాల, అత్తరు సమర్పించిన అనంతరం వారు ఫాతెహా నిర్వహించి ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడి నుండి నేరుగా అరీఫుల్లా మాలిక్, అమీన్‌స్వామి మొదలైన 16మంది పూర్వపు పీఠాధిపతుల మజార్ల వద్దకు చేరుకుని గంధం, గుడ్డచాదర్, పూలు సమర్పించారు. అక్కడ ఉన్న పూర్వ పీఠాధిపతులు మజార్లకు పూలు సమర్పించి గురువులచే ప్రార్థనలు చేయింఆరు. అక్కడి నుండి అమీన్‌పీర్ దర్గా గ్రంథాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి పీఠాధిపతుల వారు దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకుమించి అమీన్‌పీర్ దర్గాను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదరిస్తున్న ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి, మైనార్టి సంక్షేమశాఖ మంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, కడప నగరపాలక కమీషనరు ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ ఆధ్వర్యంలో అమీన్‌పీర్ దర్గా ప్రాంగణమంతా గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, డీఎస్పీ షరీఫ్, దర్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# నకిలీ సర్టిఫికెట్‌తో సచివాలయంలో ఉద్యోగం



- అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం
- మూగ , చెవిటి సర్టిఫికెట్‌తో ఉద్యోగం
- కింది స్థాయి నుంచి

బద్వేలుఅర్బన్, నవంబరు30 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీలోని సచివాలయంలో నకిలి సర్టిఫికెట్ పొందిన వైనం వెలుగుచూసింది. సచివాలయం ఏర్పడ్డాక వాటిలో ఉద్యోగం పొందేందుకు నిరుద్యోగులు పడ్డ కష్టం అంతా ఇంతా కాదు. కానీ కొంతమంది తెలివిగా ఉద్యోగం పొందేందుకు నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచి ఉద్యోగం పొందినట్లు సమాచారం. బద్వేలు మున్సిపాలిటీలో 36 వార్డులకు గాను 23 సచివాలయాలు ఉండగా వాటిలో దాదాపు 205 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఒక సచివాలయంలో మూగ, చెవిటి సర్టిఫికెట్ తెచ్చి ఉద్యోగం పొందినట్లు సమాచారం. అయితే ఈసర్టిఫికెట్ కోసం అధికారులకు మాముళ్లు ఇచ్చి ఉద్యోగం పొందినట్లు సమాచారం. ఉద్యోగం వచ్చాక నకిలి సర్టిఫికెట్ ఉద్యోగం పొందినట్లు మున్సిపల్ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. చదివిన చదువులకు ఉద్యోగాలు రాక ఎంతోమంది నిరుద్యోగులు రోడ్డున పడుతుంటే ఇలా ఉద్యోగం తెచ్చేందుకు అడ్డదారులు తొక్కడంపై నిరుద్యోగులు మండిపడుతున్నారు. సచివాలయం ఉద్యోగం కోసం ఎంతమంది నిరుద్యోగులు పోటిపడ్డారో అందరికీ తెలిసిందే. రాత్రనకా, పగలనకా కోచింగ్ సెంటర్లలో చదివి ఒక్క మార్కులో ఉద్యోగం దక్కని వారు వేలమంది నిరాశకు లోనైన వారు ఉన్నారు. ఇంతమంది ఉద్యోగాల కోసం అవస్తలు పడుతుంటే కొంతమంది నకిలి సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగం పొందడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇలాంటి సంఘటనే ఈ మధ్య కాలంలో గుంటూరు జిల్లాలో వెలుగుచూడడం తో అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. కానీ బద్వేలులో ఇలాంటి సంఘటన ఉందని తెలిసినా కూడా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. కిందిస్థాయి నుంచి మాముళ్ల ఇవ్వడం జరిగిందని, ఎవరూ ఏం చేయలేరనే ధీమాతో ఆ ఉద్యోగి ఉన్నారు. ఇలాంటి వాటిపై ఉన్నతాధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలిసింది ఒకటే అయినా తెలియకుండా ఎంతమంది నకిలి సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారో ఉన్నతాధికారులు విచారణ జరిపితే నిజాలు వెలుగుచూసే అవకాశం లేకపోలేదు.

## చంద్రబాబును కలిసిన గంటా నరహరి, మేడా విజయశేఖర్‌రెడ్డి

### భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లిన నరహరి



రాజంపేట అర్బన్, నవంబరు 30 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తిరుమల పర్యటన సందర్భంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి పెద్దఎత్తున పార్టీశ్రేణులతో కలిసి తరలివెళ్లారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు, నేతలను సమీకరించి పెద్దఎత్తున వాహనాల్లో తరలివెళ్లారు. చంద్రబాబుకు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిక్కెట్ ఆశిస్తున్న మరో నేత మేడా విజయశేఖర్‌రెడ్డి కూడా తన అనుచరులతో కలిసి చంద్రబాబును కలిశారు. ఇద్దరు నేతలకు కష్టపడి పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

## వివక్షత లేని పరిపాలన జగన్ కే సాధ్యం

బద్వేలు అర్బన్, నవంబరు30 ప్రభాతవార్త : ఎలాంటి వివక్షత లేకుండా అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు నవరత్నాలను ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు.17వ వార్డు సచివాలయం పరిధిలోమున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, జేసీకన్వీనర్ యద్దారెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్య క్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులకు వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణతో పాటు పలువురు వార్డు నాయకులు ఘన స్వాగతం పలుకుతూ శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 17, 16 వార్డులలో కౌన్సిలర్లు ఇబ్బందికరంగా ఉన్నటువంటి పలు ఏరియాలలో సీసీ రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించి వారి సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్లు, నాయకులు ఎంతగానో కృషిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మున్సిపాలిటీ అభివద్ధికి రూ.130 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, గతంలో బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేదని ప్రస్తుతం మున్సిపాలిటీలలోని అనేక వార్డులలో సీసీరోడ్లు వేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫథకాలు అందజేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి ప్రజలకు చెప్పిన హామీలను అమలు చేసి ప్రజల ఆధరాబిమానాలు పొందారన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, వైసీపీ నాయకులు నిమ్మకాయల గురివిరెడ్డి, పెంచలబాబు, మౌలాలి, బుజ్జి, శివ, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కేశవరెడ్డి, ఓబుళరెడ్డి నాగేశ్వరరావు, చెన్నక్రిష్ణారెడ్డి, చెంచయ్య, మురళి, సచివాలయ సిబ్బంది కన్వీనర్లు గృహ సారధులు పాల్గొన్నారు.



## 100 కోట్ల అభివృద్ధి వైసీపీ పాలకమండలితోనే సాధ్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

4 లో



## రాష్ట్ర ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం ఘన వీడ్కోలు !

డప,నవంబర్,30 :

జిల్లాలో ఒక్క రోజుపర్యటనలో భాగంగా గురువారం రోజు అమీర్ పీర్ దర్గా ( పెద్ద దర్గా ) దర్శనార్థం నంద్యాల నుండి బయలుదేరి 2.25 గంటలకు కడప విమానాశ్రయం కు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోపాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ టిటిడి చైర్మన్ ఎస్. వి సుబ్బారెడ్డి హెలికాప్టర్ లో వచ్చారు. కడప విమానాశ్రయంలో జిల్లా ఇంచార్జీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ వైస్ ఛైర్మన్ జకీయా ఖానం, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బారెడ్డి, సి. రామచంద్రయ్య, ఎం. రామచంద్రయ్య, డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, దాసరి సుధ, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, సుధీర్ రెడ్డి నవాఉజ్ బాషా, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాసులు రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు పి. శివవప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి పి. రామంజుల రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారులు శ్రీనివాస్, సురేష్‌నాయకులు భారత్ రెడ్డి, ఇతర నాయకులు అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.



## ఎయిడ్స్ నివారణపై మహిళా కళాశాలలో సదస్సు



**మదనపల్లెక్రైం, నవంబర్ 30 ప్రభాతవార్త :**ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవంలో భాగాంగా ఆర్ఆర్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మహిళా ప్రభుత్వ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవిపై క్షుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, ఆర్ఆర్ఎస్ సిబ్బంది పల్లవి, శ్వేత, మౌనిక, సుజాత పాల్గొన్నారు.



## పర్యావరణను పరిరక్షణపై పరిశోదనలు జరగాలి

**కురబలకోట, నవంబర్ 30 ప్రభాతవార్త :**పర్యావరణ పరిరక్షణ కోసం పరిశోదనలపై దృష్టి సారించాలని ముఖ్య అతిధి ప్రొపెసర్ దీపక్‌దుబాల్ అన్నారు. గురువారం మిట్స్ ఇంజనీరింగ్ కళశాలలో సప్పైనెర్ ఎనర్జి స్టోరేజ్ సిస్టమ్స్ మెటిరీయల్స్ నుంచి డివైజ్‌పై అవాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపయోగించే మెటిరీయల్స్ శక్తినిల్వ పెంచే పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే వాటిపై ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ రంగంలో అనేక పరిశోదనలు జరుగుతున్నాయని ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథం, విబాగాదిపతి రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

### వైద్యాధికారి క్రిష్టల్‌దాస్



కురబలకోట, నవంబర్ 30 ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని కురబలకోట పిహెచ్‌సి వైద్యాధికారి క్రిష్టల్‌దాస్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఈగలు, దోమలు, వృద్ది కాకుండా ఉంటాయన్నారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు ప్రబలకుండా గ్రామాల్లో క్రిమిసంహారక మందులను స్ప్రే చేశామన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని పురష్కరించుకొని మండలంలో 13చోట్ల మెడికల్‌క్యాంపులు నిర్వహించారని తెలిపారు. ఈ క్యాంపుల్లో బిపి, షుగర్, జ్వరాలు, టీబి తదితర జబ్బులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. టిబి అనుమానితుల నుంచి శ్యాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం నివేధించాలన్నారు. అయుష్మాన్‌భారత్ పథకం గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ పథకం కింద ప్రతినెల 9, 10తేదీల్లో పిహెచ్‌సిలో గర్భవతులకు ప్రత్యేక వైద్యసేవలను అందిస్తామన్నారు.

## ఐఏఎస్‌లను జైలుకు పంపిన ఘనత వైకాపాదే

### టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్



మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త : ఐఏఎస్‌లను జైలుకు పంపిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ విమర్శించారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి పాలనలో జరిగిన నీరు-చెట్టు పనుల్లో భాగంగా రూ.20వేలకోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్లు ఇప్పటికి తిప్పుకొంటున్నట్లు తెలిపారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏళ్ళు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఐఎఎస్ అధికారులకు జైలు శిక్ష పడిన విషయాన్ని గుర్తు చేశారు. గత టిడిపి పాలనలో ఐఎస్, ఐపిఎస్‌లకు హోదా, గౌరవ మర్యాదలు ఉండేవన్నారు. జగన్ ప్రభుత్వంలో మార్యాదలు పోయిశిక్షలు పడుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలైన్ పునరుద్ధరించండి

### జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ విన్నపం



మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త : అన్నమయ్యజిల్లా కేంద్రమైన రాయచోటిలో రైల్వేలైన్ పునరుద్దరించాలని గురువారం జాయింట్ కలెక్టర్ పర్మాన్‌అహమ్మద్‌ఖాన్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఏపిసిసి, డిసిసి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ర్యాలీలో ఏపిసిసి మీడియో ఛైర్మెన్ ఎస్.తులసిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రైల్వేలైన్ పునరుద్దరిస్తే ప్రజలకు అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మదనపల్లె కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్, సురేంద్రరెడ్డి, చలపతి, ముబారక్, మీనాకుమారి, మహబూబ్‌పీర్, మహమ్మద్‌రఫి, నాగరాజులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని పలువురు అధినాయకులు వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## లారీ అసోసియేషన్ స్థలంపై హైకోర్టు స్టే



మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త : మదనపల్లె రూరల్ మండలం వలసపల్లె వద్ద లారీ అసోసియేషన్ పేరుతో ఉన్న స్థలంపై హైకోర్టు స్టే విధించినట్లు వైఎస్ఆర్ సిపి నాయకులు జి.నాగరాజరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వలసపల్లె నవోదయ పాఠశాల, కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని సర్వేనెంబర్ 711, 712లో 8ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈస్థలం లారీ అసోసియేషన్‌కు కేటాయించారు. అయితే ఈ స్థలం విలువైందని, ఇక్కడ విద్యాసంస్థలు ఉండడం వల్ల పలువురికి ఇబ్బందికరంగా ఉంటుందని గతంలో జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ఆయన రెండు ఎకరాల స్థలాన్ని లారీ అసోసియేషన్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసింది. ఈ విషయంపై నాగరాజరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా ఈ స్థలంలో ఎలాంటి కట్టడాలు నిర్మించరాదని హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ స్థలాన్ని ప్రజా అవసరాలకే వినియోగించాలని తెలిపినట్లు ఆయన తెలిపారు.

## జాతీయ స్కాలర్‌షిప్ మంజూరు

కురబలకోట, నవంబర్ 30 ప్రభాతవార్త : మిట్స్ కళాశాలకు చెందిన ఎంబిఏ, ఎంసిఏ విద్యార్థులకు సింగల్ గర్ల్‌చైయిల్డ్ ఇందిరాగాంధీ, జాతీయ స్కాలర్‌షిప్‌లు మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎంబిఏకు చెందిన పల్లవి రూ.76,800, ఎంసిఏకు చెందిన చంద్రావతి రూ.36.200లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్, అభినందించారు.

## వేంపల్లెలో ఉచితంగా యునాని వైద్యం



వేంపల్లె, నవంబర్ 30, ప్రభాతవార్త : వేంపల్లెలోని ఖతీబ్‌వీధిలో గురువారం కోవరంగుట్టపల్లె ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత యునాని వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా యునాని వైద్యుడు ఎస్.ఎ.ముక్తార్ అహమ్మద్ ఆధ్వర్యంలో సుమారు 70మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చేపలు పట్టేందుకు లైసెన్సు తప్పనిసరి

కొండాపురం, నవంబర్ 30, ప్రభాతవార్త : కొండాపురం మండలంలోని గండికోట ప్రాజెక్టులో చేపలు పట్టేవారు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. లైసెన్సు ఉన్నవారే చేపలు పట్టుకునేందుకు అర్హులని, లైసెన్సు లేకుండా ఎవరైనా చేపలు పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ జగన్ కావాల్సిందే

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 30ప్రభాతవార్త: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే అన్ని వర్గాల వారికి న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్. జగన్ రావాల్సిందేనని జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపిలు సిఎం. బాష, రాజశేఖర్‌లు పేర్కొన్నారు. పోరుమామిళ్ళ సచివాలయం-3 వద్ద నిర్వహించిన మళ్లీ జగన్ ఎందుకు రావాలి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొట్టమొదటి సారి అధికారంలోకి వచ్చిన వైఎస్. జగన్ అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లకు కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ బాష, మండల కోఅప్షన్ మెంబర్ అల్లా, ఎంపిటిసి ఇస్సాక్, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, ఎంపిడివో వరప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మెరుగైన పోలీసు సేవలందించాలి

### :ఎస్ఐ సత్యనారాయణను సత్కరించిన ఆర్యవైశ్యులు

బద్వేలు అర్బన్, నవంబరు30 ప్రభాతవార్త : బద్వేలు పట్టణంలో మెరుగైన పోలీసు సేవలందించి ట్రాఫిక్ నియంత్రణకు కృషిచేయాలని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్‌బాబు, తులసి వెంకట శివ నారాయణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, సుభాష్, రమణలతో పాటు యోగివేమన యూనివర్సిటీ ఈసీ





మెంబర్ కొండపల్లి సుబ్బారావు, సంజీవని హాస్పిటల్ డాక్టర్ కోట సుమన్, గౌరిసాయి బార్ అండ్ రెస్టారెంట్ యజమాని బ్రహ్మదేవుని యర్రంరెడ్డితో పాటు పలువురు కోరారు. ఇటీవల బద్వేలు అర్బన్ ఎస్ఐగాబాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణను పలువురు ఆర్యవైశ్యులు , పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కిలిసి అభినందనలు తెలిపారు. ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు కృషిచేస్తామని, అసాంఘీక కార్యక్రమాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రజలు వ్యాపారులు ట్రాపిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. అనంతరం బద్వేలు పట్టణ అబివృద్ధి కమిటి గౌరవాధ్యక్షులు కొండపలి సుబ్బారావు, కన్వీనర్ నానబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గురుమూర్తి, సత్తార్, రసూల్, నాగార్జున ,రంగరాజు, రాజగోపాల్ , సుబ్బరాయుడుతో పాటు పలువురు ఎస్ఐని సత 2రించి ట్రాఫిక్ సమస్యపై దృష్టిసారించాలని కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పులివెందుల, నవంబర్ 30, ప్రభాతవార్త : జగనన్న ప్రభుత్వంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని 4వ వార్డు పరిధిలోని సీయోనుపురం సచివాలయ పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. స్థానికులు వైఎస్‌ఆర్‌సీపీ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపిడివో ఆధ్వర్యంలో విక్షిద్ భారత్ సంకల్ప యాత్ర

ఖాజీపేట, నవంబర్ 30ప్రభాతవార్త: మండల పరిధిలోని ముత్తనూరుపాడు గ్రామంలో విక్షిద్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమాన్ని గురువారం ఎంపిడిఒవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి హాజరై మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చే నిధులను విక్షిద్ భారత్ సంకల్ప యాత్ర వా య్న్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముత్తనూరు పాడు గ్రామంలో పలు సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఆశావర్కర్లు, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించండి ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త : పట్టణ అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు, అధికారులు సహకరించాలని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. గురువారం మద్యాహ్నం కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా అవసరాల మేరకు అజెండాలో పొందుపరిచిన అంశాలను ఆమోదించి అభివృద్ధి పనులు వేగవంతానికి అధికారులు, కౌన్సిలర్లు సహకరించాలన్నారు. అనంతరం వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో ఆమోదించిన అంశాలను మినిట్స్‌లో రాయాలని ఛైర్‌పర్సన్‌ను అడిగారు. కౌన్సిల్‌లో ఆమోదించిన ప్రతి అంశాన్ని మినిట్స్‌లో రాసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కౌన్సిల్‌లో చర్చించిన అంశాలపై అధికారులు చొరవ చూపాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజాసంక్షేమమే కౌన్సిల్ ద్యేయమంటూ మరో వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం కోరారు.

కౌన్సిలర్లు అందరూ ఐక్యంగా ఉండి వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.



ఈకార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, ఆర్ఓ నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఎస్వి.రమణ, ఆర్వి.శివారెడ్డి, పర్జానా, బేబివెల్‌కం చంద్రశేఖర్, డిష్ రామక్రిష్ణారెడ్డి, హరిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ కుమార్

రామాపురం,నవంబర్30,ప్రభాత వార్త: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు రకాల పథకాలను ప్రజలు నిద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయిలోకేష్ కుమార్ అన్నారు. మండలంలోని చిట్లూరు, నీలకంఠరావు పేట గ్రామ సచివాలయాల్లో గురువారం ఎంపీడీఓ హైదర్ వల్లీ ఆద్వర్యంలో విక్షిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విక్షత్ భారత్ సంకల్ప యాత్రలో హెల్త్ కార్డులు గ్యాస్‌లు ప్రభాకర్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ సివి సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ పథకం పియంజెఏ వై జీవన జ్వోతి బీమా యోజన సురక్ష భీమా యోజన బుక్కన్న సమృద్ధి ప్రధాన మంత్రి ప్రసాద్ భీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ఆయన ప్రజలకు వివరించారు. ఈ ఇన్సూరెన్స్ వల్ల ప్రతి కుటుంబానికి ఐదు లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 18 రకాల పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమమంలో వైద్య శిభిరము నిర్వహించి రోగులకు చికిత్స చేసి మందులను పంపిణీ చేశారు. క్షయ వ్యాధి, టిబి ముక్త్ భారత్ లో క్షయ రోగులకు పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. చికిత్స కాలంలో మంచి పౌష్టికాహారం నిమిత్తం రోగికి రూ.500 వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మరియు దాతల సహకారంతో టిబి రోగులను దత్తత తీసుకోవడం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమమంలో సర్పంచులు రామాంజులు, అయూబ్ అలీఖాన్, వైద్యాధికారి వినోద్ కుమార్, ఈపీఓఆర్‌డి ఉషారాణి ఎస్బీఐ మేనేజర్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉచిత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎంపీపీ



వీరబల్లి,నవంబర్30,ప్రభాత వార్త: జిల్లాలోని రాయచోటి నందు గల శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల లో డిసెంబర్ 2వ తేదీన జరిగే జాబ్ మోళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తరగతి నుండి పీజీ వరకు చదివిన వారు ఎవరైనా ఈ జాబ్ మేళాలో పాల్గొని వారి అర్హతకు తగ్గ ఉద్యోగం పొందాలని తెలిపారు. సెమారు నూరు కంపెనీలకు పైగా ఈ జాబ్ మేళాలో యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చరిత్రలో ఎరుగని సంక్షేమం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే సాధ్యం

వేంపల్లె, నవంబర్ 30, ప్రభాతవార్త : చరిత్రలో ఎన్నడూ ఎరుగని సంక్షేమం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాధ్యమైందని వేంపల్లె వైఎస్ఆర్‌సీపీ కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. గురువారం ఇడుపులపాయ గ్రామ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమం, అభివృద్ధి ప్రదాన అజెండాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు నవరత్నాలు పథకాల ద్వారా అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 90శాతం నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సోమశేఖర్‌రెడ్డి, ఏపీ హజ్ కమిటి డైరెక్టరు మునీర్, ఇడుపులపాయ సర్పంచి నాగమ్మ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు తేజ, మాజీ సర్పంచి చలపతి, మాజీ ఎంపీటీసీ కొండయ్య, సచివాలయ కన్వీనర్లు పెద్దింటి శివ, దర్బార్, శ్రావణ్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నాదానం



రామాపురం,నవంబర్30,ప్రభాత వార్త:
పవిత్రమైన కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని లక్కిరెడ్డి పల్లె మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మెన్ కర్నపు విశ్వనాధరెడ్డి అన్నారు. స్థానిక హరిహరాదుల ఆలయంలో గురువారం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో 41వ రోజు కటోర దీక్ష చేపడుతున్న అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామికి నిత్యం పూజలు చేస్తూ ఉంటారని వారికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా ఇలా కార్యక్రమాలకు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం బుగుంటుందని ప్రతి ఒక్కరిలో భక్తి బావం పెంపెందించాలని అన్నారు. ఈ కార్యక్రమమంలో అయ్యప్ప భక్తులు గురుస్వామి రమణయ్య సుబ్బరాయుడు నరశింహులు రామ్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ఎపీజియల్ఐ సాఫ్ట్వేర్ ను అప్డేట్ చేయాలి
## పియఫ్ లోన్స్ ని పెండింగ్ బకాయిలను
## త్వరగా మంజూరు చేయాలి : బిటిఏ

వీరబల్లి,నవంబర్30 ,ప్రభాత వార్త:



గత ఆరు నెలలుగా నిలుపుదల చేసిన ఏపిజిఎల్ఐ సర్వీసులను వెంటనే ప్రారంభించాలని, అలాగే ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న ప్రావిడెంట్ పండ్ లోన్స్ ను వెంటనే మంజూరు చేసి ఉపాధ్యాయులకు మేలు చేకూర్చాలని బహుజన టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఈ నెల 26వ తేదీన నెల్లూరులోని కొత్త జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో జరిగిన 23వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం అక్కడ జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్టియస్ ఉద్యమం తరువాత ప్రభుత్వం ఉపధ్యాయులపై తీవ్ర నిరంకుశంగా వ్యవహరిస్తోందని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏలు ఇవ్వకపోవడం తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను వేధించడం రివాజుగా మారిందన్నారు. చిన్న చిన్న తప్పులకు కూడా చార్జ్ మెమోల నివ్వడం సస్పెన్షన్లు విధించడం విధ్యాశాఖలో ఉన్నతంగా మరే శాఖలోను లేదన్నారు. ప్రభుత్వం మొత్తంగా విధ్యాశాఖ పైన కక్ష కట్టి ఉపాధ్యాయులను శత్రువులుగా భావించి వేధింపులకు గురిచేస్తోందని వారు వాపోయారు. ప్రభుత్వం ప్రారంబించిన ఇంగ్లీషు మీడియం, మాద్యహ్న బోజనం, నాడు నేడు వంటి కార్యక్రమాలను సమర్ధిస్తోందని అదే సమయంలో నాడు నేడు పోరుతో ప్రధానోపాధ్యాయులను వేధించడం తగ్గించాలన్నారు. ఈ కౌన్సిల్ సమావేశాలలో అన్నమయ్య జిల్లా నుండి రాష్ట్రప్రచాల కార్యదర్శిగా పల్లం రామచంద్ర ను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్ రాజయ్య ను రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా షేక్ అబ్దుల్ రజాక్ ను కమిటీలోనికి తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓపెన్ఫోరం సమావేశం



చిన్నమండెం, నవంబర్ 30(ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో గురువారం ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. 01.04.2022 నుంచి 31.03.2023 వరకు 1193 పనులకు రూ.10,86,94,166 ఖర్చు చేయడం జరిగింది. 13 గ్రామ పంచాయతీలకు గాను మస్టర్లలో తప్పులు మరియు ఎంబుక్లలో క్యాలుక్యులేషన తప్పులు కొన్ని పంచాయతీలలో మామిడి మొక్కలు చనిపోయినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రూ.73,972 రూపాయలు రికవరీ చేశారు. ఈ సమావేశంలో ప్రిసైడింగ్ అధికారి ఏపీడీ ప్రతాప్, రాయచోటి ఏపీడీ రవికుమార్, ఏవీఓ రవిప్రకాష్, ఎంపీడీఓ దివ్య, ఎస్క్యుసి, జేక్యుసి, అంబుడ్స్మెన్ ఎస్ఆర్పీ చంద్రమోహన్, ఏపీఓ మాధవి, జేఈ హరూన్బాషా, హౌసింగ్ ఏఈ రాజేశ్వరి, ఈజీఎస్ సిబ్బంది, ఎస్ఎస్ ఏటీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు





గాలివీడు, నవంబర్ 30(ప్రభాతవార్త):
మండలంలోని ప్యారంపల్లి గ్రామం తాతిరెడ్డిగారిపల్లెలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానము శ్రీ విజయగణపతి శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం శ్రీ వాయు లింగేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సర కార్తీక బహుళ పంచమి 2వ తేదీ శనివారం నుండి 4వ తేదీ బహుళ సప్తమి సోమవారం వరకు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి, శ్రీ విజయ గణపతి, శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ వాయు లింగేశ్వర స్వాముల అష్టాదశ(18వ) వార్షిక బ్రహ్మోత్సవములు 3 రోజులు ఘనంగా నిర్వహించబడునని ఆలయ ధర్మకర్తలు తాతిరెడ్డి వినితరెడ్డి, వెంకట్రామిరెడ్డి వారి కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం ఉదయం స్వామి వార్లకు అభిషేకం, అర్చన, హోమం అనంతరం తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 5 గంటలకు హనుమాన్ చాలీసా పఠనం, అయ్యప్పస్వామి అంబలం పూజకార్యక్రమం వైభవంగా నిర్వహించబడునని అన్నప్రసాద వితరణ జరుపబడునని ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు. సోమవారం వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగుతాయన్నారు. కావున భక్తులందరూ కార్యక్రమాల్లో పాల్గొని భగవత్ కృపను పొందాలని ఆలయ ధర్మకర్తలు తాతిరెడ్డి వినీతారెడ్డి, వెంకట్రామిరెడ్డిలు కోరారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



గాలివీడు, నవంబర్ 30(ప్రభాతవార్త):
చేపలవేటకు వెళ్లి విద్యుత్ వైరు తగులుకొని ఓ యువకుడు మృతిచెందిన సంఘటన గుర్రాలమిట్ట చేపల కాలనీలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు వివరాలలోకి వెళ్లితే.. గుర్రాలమిట్ట చేపలకాలనీకి చెందిన బత్తిని నారాయణక ఉమారుడు మనోహర్(22) గుండ్లచెరువు పంచాయతీ మోపూరివాండ్లపల్లెకు సమీపంలోని గుండ్లచెరువులోకి చేపలను పట్టుకోవడం కోసం వెళ్లాడని అక్కడ చేపలను పట్టుకుంటూ ఉన్న సమయంలో చెరువు పైన వెళ్లిన విద్యుత్ వైరు తగులుకొని షాక్కు గురై మృతిచెందినట్లు తెలిపారు. ఈ విషయాన్ని మిగతా చేపలు పట్టేవారు గమనించి పోలీసులకు సమాచారాన్ని అందించారని తాము వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లెకు తరలించామని పోలీసులు పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహించగా రూ.4252లు ఆదాయం



పీలేరు, నవంబరు 30 ప్రభాతవార్తః రాయచోటి ఎస్ఈబీ ఎన్ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పీలేరు ఎస్ఈబీ పరిధిలో సారాయి కేసులు పట్టుబడిన మూడు ద్విచక్రవాహనాలకు వేలం పాట నిర్వహించగా ప్రభుత్వం ధర రూ.9200లు కాగా జీఎస్టీతో సహా ప్రభుత్వానికి రూ.13452లు వచ్చింది. ఆదాయం రూ.4252లు ప్రభుత్వం ధర కన్నా ఎక్కువ వచ్చిందన్నారు. సారాయి కేసులోసీజ్ చేయబడిన ఆరు కేసులలోని 77 లీటర్ల సారాని నశింప చేశామన్నారు. వీటి విలువ రూ.7700లు. ఈకార్యక్రమంలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

పీలేరు, నవంబరు 30 ప్రభాతవార్తః మండలంలోని తలపుల గ్రామ పంచాయతీ అబ్బవరంపల్లె,



చెరుకువారిపల్లె, హరిజనవాడ, తలపులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి పక్షాల విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన సమస్యలను వివిధ శాఖల అధికారులకు చెప్పి సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించారు. గత ప్రభుత్వానికి , ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈకార్యక్రమంలో దండు జగన్మోహన్రెడ్డి, ఎన్వి.చలపతి, ఎంపీటీసీ వెంకటరమణనాయుడు, తలపుల మాజీ సర్పంచి మస్తాన్, నాయకులు చక్రపాణిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సురేంద్రనాయుడు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్తలపై కలెక్టర్కు ఫిర్యాదు



నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం దారికోసం ఎదురుచూపు

కేవి.పల్లె, నవంబరు 30 ప్రభాతవార్తః గ్రామ సచివాలయ భవన నిర్మాణాన్ని అడ్డుకుంటున్న తెదేపా కార్యకర్తపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు గ్యారంపల్లె సర్పంచి రెడ్డెప్ప, కాంట్రాక్టరు జయప్రకాష్రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూగ్యారంపల్లెలో సర్వే నెంబరు 215-6లో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థలం కేటాయించడం జరిగిందని చెప్పారు. దీంతో గ్రామానికి మంజూరైన గ్రామ సచివాలయ భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తికావచ్చిందని భవనం ముందు మెట్ల నిర్మాణం చేపట్టే క్రమంలో ఉండగా గ్రామానికి చెందిన తెదేపా నాయకులు జ్ఞాన ప్రకాష్ ఆస్థలం తమదంటూ నిర్మాణం జరగకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. వాస్తవానికి ప్రభుత్వ స్థలంలోనే జ్ఞాన ప్రకాష్ అక్రమంగా పశువుల కొట్టాం ఏర్పాటుచేశారన్నారు. గ్రామ సచివాలయానికి దారి కూడా లేకుండా అడ్డుపతుండడంపై గతంలో కూడా మండల తహశీల్దారుకు ఫిర్యాదు చేయగా అధికారులు 1710 అడుగుల స్థలాన్ని సబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్టార్ చేసుకున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి ప్రజల కోసం నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తిచేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామ సచివాలయానికి దారి ఏర్పాటుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో యల్లారెడ్డి, రమణ, కిశోర్కుమార్రెడ్డి వేణుగోపాల్రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ఆర్సీ, ఎన్ఎస్ఎస్ విభాగాలు
# సంయుక్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



పీలేరు, నవంబరు 30 ప్రభాతవార్తః స్థానిక సంజయ్గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆర్ఆర్సీ, ఎన్ఎస్ఎస్ విభాగాలు సంయుక్తంగా గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణ అనే అంశంపై పోస్టర్ మేకింగ్ పోటీలను గురువారం నిర్వహిం చారు. ఇందులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్ర మంలో ప్రిన్సిపాల్ సుధాకర్రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, ఆర్ఆర్సీ సమన్వయకర్తరాధాకష్ణ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు సుధాకర్రెడ్డి, యల్లయ్య, సీనియర్ అద్యాపకులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకే సంక్షేమ పథకాలు




కలకడ, నవంబరు 30 ప్రభాతవార్తః పేదరిక నిర్మూలనకు జగనన్న సంక్షేమ పథకాలు చేపట్టారని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవికుమార్రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడిబండ పంచాయతీలో సంక్షేమ పథకాల బోర్డు వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసిన ఘనత రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిదేనన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్రెడ్డి, మోహన్రాజా ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బేపారి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30 ప్రభాత వార్త : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం 23వవార్డులో బేపారి జాకీర్, బేపారి బషీర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి,నంద్యాల కొండారెడ్డి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బేపారి గౌస్ బాష, బేపారి ఆసిఫ్, బచ్చల ప్రతాప్, మాజీ ఎంపీపీ లక్షింపేట గుర్వి రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు,సోములవారిపల్లె మాజీ సర్పంచ్ సాంబశివుడు, కాకరేణి పల్లె మాజీ సర్పంచ్ మర్తల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పుల్లయ్య, మాజీ కో ఆప్షన్ నెంబర్ బోనం గురివి రెడ్డి, మదార్ సాహెబ్,చిల్లిగారి సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని, నంద్యాల కొండా రెడ్డిని22వవార్డుకౌన్సిలర్మహమ్మదీయ కాలనీలోని తన ఇంటికి ఆహ్వానించి గజమాలతో సత్కరించారు.

# శివాలయం మృత్యుంజయ హెూమంలో ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 30, ప్రభాతవార్త : పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం నందు నిర్వహించబోయే మృత్యుంజయ హెూమంలో గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన ఆలయ మూలవిరాట్టులైన అగస్త్యేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవి, సీతా, లక్ష్మణ, హనుమంత సమేత శ్రీ రామ చంద్ర మూర్తిని, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి వారి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల చేతుల మీదుగా అందుకున్న పూర్ణాహుతిని సమర్పించి మృత్యుంజయ హెూమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు శివాలయం బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

# పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్ళీ సిఎం కావాలి..



మైదుకూరు నవంబర్ 30, ప్రభాత వార్త : ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. గురువారం శివపురం సచివాలయ పరిధిలో మళ్లీ జగన్ ఆంధ్రప్రదేశ్ కు ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంను సరిచూచు కొని ఏ ప్రభుత్వంలో మీకు మేలు జరిగి ఉంటే ఆ ప్రభుత్వాన్ని ఆదరించవలసినదిగా కోరారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో చేసిన మోసాల గురించి వివరించి చెప్పారు. మళ్లీ జగన్ మనకు సీఎంగా వస్తే అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన లాంటి పథకాలే కాకుండా మరెన్నో పథకాలు అమలు అవుతాయని అన్నారు. అనంతరము పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ థామస్, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి,వక్స్ బోర్డు ఛైర్మెన్ మదీనా దస్తగిరి, జడ్పీటీసీ ఏ. వి సుబ్బారెడ్డి,అన్నలూరు సర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, డాంఖాన్ పల్లి సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, నియోజకవర్గం సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గౌస్ లాజమ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద గూటికి చేరిన సత్యనారాయణ



ప్రొద్దుటూరు నవంబర్ 30 ప్రభాతవార్త
మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో నారాయణ సత్యనారాయణ తో పాటు మరో 25 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు గురువారం స్థానిక 11వ వార్డు సార్వకట్ట వీధిలో నివాసమున్న నారాయణ సత్యనారాయణ అలియాస్ చిల్లిగారె సత్యం వరద చేరుకుని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సత్యం ఆధ్వర్యంలో మరో 25 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ సత్యం చాలాకాలంగా వ్యక్తిగతంగా తనకు తెలుసని పేదలకు న్యాయం జరగాలని తపించే వ్యక్తిఅని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. నారాయణ సత్యనారాయణ తో పాటు పార్టీలో చేరిన కోటా నరసింహ, ఓబులేసు,గుండా చంద్రశేఖర్, నటకాల సతీష్, జూటూరు జగన్ తదితరులకు తెలుగుదేశంపార్టీ కండువాలు వేసి పార్టీలోకి వరద తో పాటు నంద్యాల కొండారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీఎంపిపిగురివిరెడ్డి,తెదేపాపట్టణమాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ పనులు వేగవంతం

## మార్చి నాటికి 70 శాతం పనులు పూర్తి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 30 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో శివాలయం కూడలిలో నిర్మిస్తున్న నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేశామని వచ్చే ఏడాది మార్చినాటికి 70 శాతం పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం ఉదయం కూరగాయల మార్కెట్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజనీర్లతో మరియు కాంట్రాక్టర్ తో జరుగుతున్న నిర్మాణం పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దుర్గంధపూరితమైన వాతావరణంలో కూరగాయల మార్కెట్ ఉండేదని ప్రజలకు ఎంతో అసౌకర్యంగా ఉన్న నేపథ్యంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టాలన్న సంకల్పం ఉండేదన్నారు. ఏప్రిల్ లో ఎన్నికల అనంతరం జూలై నాటికి మార్కెట్ నిర్మాణపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు. అలాగే నియోజకవర్గంలో రామేశ్వరం దగ్గర పెన్నా నదిపై వంతెన నిర్మాణం నూతన బస్టాండ్ నిర్మాణం ఎస్వీఎన్ఆర్ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీల అభివృద్ధి పనులు మున్సిపల్ పరిధిలో త్రాగునీటి కొత్త పైపులైను ఏర్పాటు ఐదు ప్రధాన కాలువల ఆధునీకరణ పనులు వేగవంతం చేసినట్లు ఆయన తెలిపారు. వైసిపి నాలుగున్నర వేల పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గం సంక్షేమ పథకాల ద్వారా 1314 కోట్లు, అభివృద్ధికై సుమారు 1000 కోట్లు ఇస్తున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ వాడుకుంటూ ఓబులరెడ్డి మున్సిపల్ కమిషనర్ రమణయ్య ఎంపీ సాయి కృష్ణ మరియు సంబంధిత ఇంజనీర్ లు పాల్గొన్నారు.

# 13వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్



ప్రొద్దుటూరు నవంబర్ 30 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 13 వ వార్డులో కౌన్సిలర్ ఇర్ఫార్ భాష ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళల ఖాతాలలో నేరుగా నగదు జమ చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే 13 14 కోట్లు నగదు జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కమల్ భాష వెల్లాల మహమ్మద్ గౌస్ సత్యం జిలాని భాష కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద మరియు స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలి తాహశీల్దారు



రామాపురం,నవంబర్30,ప్రభాత వార్త: మండలంలోని 13 గ్రామ పంచాయితీ పరిధిల లోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువ కులు డిసెంబర్ 9వ తేదీ లోపు ఆయా గ్రామాల పరిధిలో ని బిఎల్ఒ కేంద్రాల వద్ద ఓటు నమోదు చేసుకోవాలనితాహశీల్దార్అరవింద్ కిశోర్ తెలిపారు. నల్లగుట్టపల్లె పంచా యితీలో ఎలక్షన్ సూపర్‌వైజర్ ఫణ్నీ కృష్ణ చిట్లూరు ఎలక్షన్ సూపర్‌వైజర్ రవికు మార్‌లు ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. డిసెంబర్ 2,3వ తేదీలలో రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ నమోదు అధికారి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలలో బూతు లెవల్ అధికారులు ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు విషయము మీద ప్రత్యేక కార్యక్రమమును ఉండి నిర్వహిస్తున్నారన్నారు.

# ఆదిత్య కళాశాలలో న్యాక్‌బృందం సందర్శన

మదనపల్లె, నవంబర్ 30 ప్రభాతవార్త : మదనపల్లె రూరల్ మండలంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నేషనల్ అసెష్మెంటు అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ వారిచే న్యాక్ బృందం సందర్శించింది. న్యాక్ బృందం న్యూఢిల్లీ సభ్యులు నరేంద్రబహదూరుసింగ్, వైస్ చాన్సిలర్ ఆఫ్ ఖాజామెహిద్దిన్, లాంగ్వేజ్ యూనివర్శిటి లక్నో ఉత్తరప్రదేశ్, ప్రొపసర్ జగదీష్‌సింగ్, దత్తాత్రేయ, ప్రిన్సిపాల్ శివాజి, పూణే మహరాష్ట్రాలు సందర్శించారు. కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులతో సంభాషించారు. కళాశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం తిలకించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులు ప్రారంభం

కేవి.పల్లె, నవంబరు 30 ప్రభాతవార్త: మండలంలోని మారెళ్ల నుంచి మంచాలమంద వరకు రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈపనులు రూ.25లక్షలు అంచనా వ్యయంతో 5.5. కిలోమీటర్లు వేయనున్నారు. ఈమార్గంలో రోడ్డు ఏర్పాటుచేస్తే మంచాలమంద గ్రామస్తులకు మండల కేంద్రం దగ్గరగా ఉంటుంది.

## సంక్షేపథకాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన సియం జగనన్నే




రాజుపాళెం,నవంబరు30,ప్రభాతవార్త. దేశంలో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరున్నారా అంటే,వాటిలో మహిళలకే ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు మన జగనన్నే అని మండల వైకాపా కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి అన్నారు.తనసొంత గ్రామంలో జగనన్న పరిపాలనలో జరిగిన సంక్షేపథకాలు ఎన్నిరకాలు,ప్రజలకు ఎంత మేలు జరిగిందో వివరించారు ఆయన,దాంట్లో మహిళకే పెద్దపీట అన్నారు. మండల పరిధిలోని ఎరోపాళెం గ్రామపంచాయితీలో గురువారం మండల నాయకులు రాజారాంరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం పాటు ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో పార్టి జెండాను ఆవిష్కరించారు.అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఎర్పాటు చేసిన గ్రామనికి అందించిన సంక్షేమ పథకాల సూచిక బోర్డును ప్రారంభించి,సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదలకు అందించిన సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఇవ్వన్నీ మరోపదవీకాలం కొనసాగాలంటే మళ్ళీ జగనే రావాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గుద్దేటి సుభాషిణి,శివనాగిరెడ్డి,గోవర్ధన్‌రెడ్డి, వెంకటరెడ్డి,శివశంకరరెడ్డి,చెమికల కొండారెడ్డి,రామచంద్రారెడ్డి,గోనా వెంకటసుబ్బారెడ్డి,జ్ఞానానందు,శ్రీధర్ ఎంపిడిఓ వెంకటరెడ్డి,ఇఒపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

### మున్సిపాలిటికి నిధుల కేటాయింపుపై జగన్ ఆరా

రాజంపేట అర్బన్, నవంబరు 30 ప్రభాతవార్త జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి గురువారం కలిశారు. కడపలో సిఎ ంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం స్వయంగా పోలాను మున్సిపాలిటికి నిధుల కేటాయింపు ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. ఇంకా ఏమి రాలేదని, పరిస్థితి అలాగే ఉందని వివరించారు. అక్కడే ఉన్న కార్యదర్శి ధనుంజయ్యరెడ్డిని ఈ విషయమై సిఎం ప్రశ్నించారు. ధనుంజయ్యరెడ్డి మున్సిపాలిటిలో గడప గడపకు మీరైనా తిరగవచ్చు కదా అని పోలా శ్రీనివాసులరెడ్డికి సూచించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే గడప గడపకు పర్యటిస్తేనే నిధులు మంజూరవుతాయని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఈ విషయమై మాట్లాడేందుకు విజయవాడకు రావాలని ధనుంజయ్యరెడ్డి పోలా శ్రీనివాసులరెడ్డికి సూచించినట్లు సమాచారం. రాజంపేటకు ఇప్పటికే 26 కోట్లు నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయినా గడప గడపకు నిధుల మంజూరులో సాంకేతిక అవరోధాలకు ప్రధాన కారణం ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తే తప్ప నిధులు విడుదలయ్యే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిఎం కార్యదర్శి ధనుంజయ్యరెడ్డి మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసులరెడ్డినిరాజధానికి రమ్మనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉండగా సిఎంను కడపలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఐక్యతగా ఉంటే ఏదైనా సాధ్యమే..!!

### క్షత్రియ వనభోజనం కార్యక్రమంలో జగన్‌మోహన్‌రాజు



చిట్వేలి, నవంబరు 30 ప్రభాతవార్త క్షత్రియ సంఘ సభ్యులతో పాటు సామాజిక అభివృద్ధికి దోహదం చేసేలా మన చర్యలు ఉండాలని అన్నమయ్య జిల్లా తెదేపా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. గురువారం పాత చిట్వేలిలోని శ్రీకృష్ణదేవరాయల సభాప్రాంగణంలో జరిగిన క్షత్రియ కార్తీకమాస వనభోజన ఐక్యత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ మనం ఎదుగుతూ జాతి ఎదుగుదలలో క్షత్రియులు అందరూ పాల్గొనాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్నవారికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. శివకుమార్‌రాజు, వేమనవర్మ, కొండూరు శివకుమార్‌రాజు, సుధాకర్‌రాజు, ప్రతాప్‌రాజు, వీరాంజనరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువే ప్రథమ ప్రాధాన్యత కావాలి

### డిఎస్‌పి విఎన్‌కె చైతన్య

### అన్నమాచార్యలో ఘనంగా ప్రెషర్స్‌డే




రాజంపేట అర్బన్, నవంబరు 30 ప్రభాతవార్త విద్యార్థులు మొదటి ప్రాధాన్యత చదువునే పరిగణించి ముందుకు సాగాలని ఆ తర్వాతనే మిగతా వ్యాపకాలపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పేర్కొన్నారు. గురువారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రెషర్స్‌డే గురువారం జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్‌పి మాట్లాడుతూ అన్నిరంగాల్లో విద్యార్థులు ముందుండాల్సిందేనని అయితే మొదట విద్య లక్ష్యాలు సాధించిన తర్వాతే అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలు కూడా పాలు పంచుకోవాలన్నారు. క్రీడల్లో రాణించిన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు తీర్చినట్లయితే ఆటోమేటిక్‌గా ఆ విద్యార్థులు మంచి భవిష్యత్తు పొందినట్లేనన్నారు. ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్నివిధాల తమ సంస్థలు అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. నాణ్యమైన విద్యతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ప్రాంగణ ఎంపికలు నిర్వహించి ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు, డాక్టర్ ఎం.సుబ్బారావు, ఇతర హెచ్‌ఒడిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పిని ఎఐటిఎస్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

# కలిసి ఉంటే తప్పదు విజయం

### టిడిపి, జనసేన సమ్మేళనంలో నాయకులు



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం, జనసేన ఇరుపార్టీలు కలుసుకుంటే తప్పక విజయావకాశాలు మెండుగా ఉంటాయని విశ్వనాధ్‌నాయుడు, చెంగల్‌రాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని విజయ కన్వెన్షన్ హాలులో టిడిపి, జనసేన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, రాజంపేట జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తప్పక ఎన్నికల్లో ఇరుపార్టీలు ఏకమైతే చాకచక్యంగా వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించవచ్చునని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజల్లో పూర్తిస్థాయిలో వైసిపిపై విశ్వాసం కోల్పోయిందని, ఈ దఫా తప్పక ఇరుపార్టీలకు విజయం వరిస్తుందన్నారు. అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ ఈ దఫా తప్పక రెండు పార్టీలతో టిడిపికి పూర్వవైభవం వస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రజల్లో గట్టి నమ్మకం పెట్టుకున్నారని, మరలా ముఖ్యమంత్రిగా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్‌లు సంగరాజు రవికుమార్‌రాజు, కమతం నాగరాజు, కట్టా గుండయ్యనాయుడు, కెకె చౌదరి, వెంకటరామరాజు, హస్తి చంద్రరాజు, మాజీ మండలాధ్యక్షులు వెంకటేశ్వర్‌రాజు, పెరుగు క్రిష్ణయ్య, జయప్రకాష్, పఠాన్ మౌలా, జుబేర్, మాజీ గడికోట సుబ్బరాయుడు, తేజ, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, కొమ్మా శివ, దినకర్, నీలకంఠయ్య, ఐదు మండలాలకు చెందిన టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిని తొలగించిన వైసీపీ నాయకులు

:అడ్డుకున్న టీడీపీ నాయకులు



బద్వేలు, నవంబరు30 ప్రభాతవార్త :మున్సిపాలిటీలోని 26వ వార్డు భావనారాయణ నగర్‌లో ఉన్న గుడిని జేసీబీతో వైసీపీ నాయకులు తొలగించారని టీడీపీ నాయకులు బొజ్జా రోశన్న, మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగళరెడ్డి తెలిపారు. భావనారాయణ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం గుడిని నిర్మించుకునేందుకు గుడిచుట్టూ ఉన్న గోడను తొలగించడం దురదృష్టకరమన్నారు. దేవుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని చుట్టూ నిర్మించిన నిర్మాణాన్ని జేసీబీ సహాయంతో తొలగించి ఆక్రమించే ప్రయత్నం జరిగిందని వెంటనే అడ్డుకుని గుడి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వెంటనే దిమ్మెల సహాయంతో పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎలాంటి అపచారం జరగకుండా పూజించడం జరిగిందన్నారు. వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డేలేకుండా పోతుందన్నారు. వీరివెంట 25వ వార్డు కౌన్సిలర్ శివమ్మ, మిత్తికాయల రమణ, కేవి.సుబ్బారెడ్డి, ప్రహ్లాద లక్ష్మినారాయణ, వీరయ్య, కేశవ, పెద్దన్న , రామయ్య తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడును కలిసిన పంతగాని



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును రేణిగుంట విమానాశ్రయంలో రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ కలిసి స్వాగతం పలికారు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు తిరుపతికి వస్తున్న సమయంలో సమాచారం తెలుసుకున్న పంతగాని హుటాహుటిన రేణిగుంట ఎయిర్‌పోర్టుకు వెళ్లి నారా చంద్రబాబునాయుడుకు తన అనుచరులతో స్వాగతం పలికారు.

## బ్రయాన్ హాస్పిట్ ఆధ్వర్యంలో డెంటల్ కిట్ పంపిణీ




పోరుమామిళ్ల, నవంబరు30 ప్రభాతవార్త :మదర్‌థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్‌లోని డెంటల్ విభాగంలో రంగ సముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్టీ బాలుర గురుకుల పాటశాలలో దాదాపు 100 మందివిద్యార్థులకు డెంటల్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు, నోటినుంచి దుర్వాసన రాకుండా ఉండేందుకు పళ్లను ప్రతి రోజు రెండుసార్లు శుభ్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్ల అభివృద్ధి వైసీపీ పాలకమండలితోనే సాధ్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




ప్రొద్దుటూరు నవంబర్ 30 ప్రభాతవార్త ప్రొద్దుటూరు పురపాలక సంఘం వందేళ్ల చరిత్రలో 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత వైసిపి పాలకమండలికే దక్కిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అజెండాలో మొత్తం 38 అంశాలు పొందుపరచగా వాటన్నిటికి పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వీధి కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించేందుకు 70 లక్షలు ఖర్చు చేసి చుక్కలు పునరుత్పత్తి కాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వేసి నియంత్రించే ప్రయత్నం చేశామన్నారు పట్టణంలో 5500 కుక్కలు ఉన్నట్లు అధికారులు తెలిపారని ఒక్కొక్క కుక్కకు 1340 వెచ్చిస్తున్నట్లు తెలిపారు అలాగే కూరగాయల మార్కెట్ వ్యాపారులను గుర్తించి తిరిగి నూతన కూరగాయల మార్కెట్లో వారికి స్థానం కల్పించేందుకు వీలుగా డిసెంబర్ 21న గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. పురపాలక సంఘంలో ఆదాయ వనరులు పెంచే విషయం గానీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో గాని గాంధీ పార్కును ప్రజలకు అందించడంలో గాని త్రాగునీరు పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచడంలో గాని ఈ పాలకమండలి ఎంతో కృషి చేసిందని చరిత్రలో గుర్తింపు తెచ్చుకున్న పాలకమండలిగా ఆయన అభిప్రాయపడ్డారు. 15వ వార్డు బైపాస్ రోడ్డు లోని మురుగునీటి కాలువ లో నీటిపారుదల సరిగా లేదని చాలాసార్లు సుబ్బారెడ్డి అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులపై మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే ఆ సమస్యను ఒక వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు పలు వార్డుల కౌన్సిలర్లు స్థానిక సమస్యలను సభ దృష్టికి తెచ్చారు సానుకూలంగా స్పందించిన కమిషనర్ తక్షణమే ఆ సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ రమణయ్య ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదుపై ఆటోలో ప్రచారం




రైల్వేకోడూరు రూరల్, నవంబరు 30 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలో ఓటర్ల నమోదుపై ఆటోలో రెవెన్యూ అధికారులు తహశిల్దారు రామ్మోహన్ ఆదేశాల మేరకు ఆర్ఐ రాజశేఖర్, విఆర్‌ఒలతో ముమ్మరంగా ఓటు నమోదుపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పైబడిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని, డిసెంబరు 1 నుండి వచ్చే యేడాది జనవరి 1 వరకు అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



వేంపల్లె, నవంబర్ 30, ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ అన్నారు. వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కడప జిల్లా సబ్‌జూనియర్స్ బాలబాలికల ఎంపికలను ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. పీడీ రాజశేఖర్, జిల్లా హ్యాండ్‌బాల్ చీఫ్ కోచ్ అబ్దుల్ మునాఫ్‌లు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు డిసెంబరు 8, 9 10తదీలలో తెనాలిలో జరగబోయే రాష్ట్రస్థాయి